ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 23 ఆగస్టు, 2025 | పేజీలు :08

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



2 లో

# గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కృషి



పనుల జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు బిటి రోడ్ల పనుల ఏర్పాటులో భాగంగా సీతారాం పూర్ గ్రామ బస్ స్టేజీ నుంచి పర్లపల్లి గ్రామం వరకు రూ.5 కోట్ల వ్యయంతో బిటి రోడ్డును శుక్రవారం రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంబించారు. మండలంలోని సుందరగిరి గ్రామంలో ఎస్సీ కాలనీలో పది లక్షల వ్యయంతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి సీతక్క పనుల జాతర ద్వారా గ్రామాలలో కుంటుపడిన పనులను అభివృద్ధి చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో నిమగ్నమయ్యామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళా సాధికారత కోసం వారిని ఆర్థికంగా బలోపేతం చేయుటకు ఉదయలక్ష్మి మహిళా సమాఖ్యకు రూ.36 లక్షల వ్యయంతో బస్సు కేటాయించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడం జరుగుతోందన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంఓ కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానాజీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు, ముఖ్య కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఉత్తమ సేవలు అందించాలి



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ఇందిర మహిళా కింద ముస్తాబాద్ మండల కేంద్రంలోని శుభోదయం గ్రామైఖ్య మహిళా సంఘం వారిచే ఏర్పాటు చేసిన నూతన ఎరువుల దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసి బస్సులు, పెట్రోల్ బంక్ ఇతర స్వయం ఉపాది యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు తరువాయి 2లో

## ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని,గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం తనిఖీ చేశారు. విక్రయ కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రిజిస్టర్‌లో రైతు వారిగా అమ్మకాలు నమోదు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, ప్రతి ఏఈవో తప్పనిసరిగా విక్రయాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ డీలర్ల దగ్గర ఉన్న ఎరువుల నిల్వలను ఏఈవోలు పరిశీలించి రైతులకు ఇప్పించాలన్నారు. సంఘ భవనం ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, పీఏసీఎస్ చైర్మన్ తోట తిరుపతి, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి , ఏడిఏ రణధీర్, ఏంఏవోలు సత్యం పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



పెద్దపలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

## 27 మంది బైండోవర్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పట్టణానికి చెందిన 27 మందిని అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ ముందు బైండోవర్ చేసినట్లు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. ఇందులో 10 మంది డిజె నిర్వాహకులు, 10 మంది సమస్యలు సృష్టించే వారు, 7గురు రౌడిషీటర్లను తహసీల్దార్లను ముందు హాజరు పరచామని ని బంధన అతిక్రమించి శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కరుణాకర్ తెలిపారు



# ఆయిల్ పామ్ రైతులకు చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాలకు చెందిన రైతులు నాంసాని సమ్మయ్య, కళ్యాణపు రాయమల్లు ఆయిల్ ఫామ్‌తోట సాగు చేసి మూడున్నర సంవత్సరాలు పూర్తి కాగా గత మూడు నెలల నుండి ఆయిల్ ఫామ్ గెలలను కోయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ మూడో పంట చేతికి రావడంతో రైతులు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గెలలను తిరుమల ఆయిల్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేయగా శుక్రవారం ఉద్యాన అధికారి ఏ. జ్యోతి, వ్యవసాయ అధికారి అనూష వారి ఆధ్వర్యంలో రైతులకి ఆయిల్ ఫామ్ గెలల చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.అడివి రాముడు గ్రామానికి చెందిన రైతు నాంసాని సమ్మయ్య రైతుకి ఇప్పటివరకు 7.8 ఏడు



టన్నుల, ఎనిమిది క్వింటాళ్లకు గాను 1, ఒక లక్ష 48,000 వేల రూపాయల చెక్కు, అలాగే ముత్తారం గ్రామానికి చెందిన కళ్యాణపు రాయమల్లు రైతుకి ఏడు టన్నుల రెండు కింటల్లా దిగుబడి కి గాను రూపాయలు 1 ఒక లక్ష 33 వేల రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. కాగా ఈ సందర్భంగా మొదటి క్రాపు సంబంధించిన చెక్కులను అందజేసిన శుభ సందర్భంగా రైతులను అధికారులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక,శ్రీలేఖ,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్,రంజిత్ పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వృద్ధుడు ఆత్మహత్య

**ప్రజా పక్షం/మల్యాల :** అనారోగ్య సమస్యలతో పాటు జీవితం మీద విరక్తి చెంది వృద్ధుడు బలవన్మరణం చేసుకున్న సంఘటన మల్యాల లో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండల కేంద్రానికి చెందిన బైరి బీరయ్య (68)కూలీ పనులు చేసుకుంటూ,తన భార్యతో కలిసి జీవించేవాడు.గత కొన్ని సంవత్సరాలుగా అతని భార్య మతిస్థిమితం సరిగా లేక మానసిక వ్యాధి తో బాధపడుతుందేది ధీనితో పాటు భీరయ్య ఆరోగ్యం సహకరించక కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండడంతో ఏం చేయాలో తెలియక తనలో తాను కుమిలి పోయి జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం ఉదయం తన ఇంటిలో ఉన్న త్రాడు తో ఉరివేసుకుని చనిపోయినట్లు ,మృతుని కొడుకు రాజమల్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలి

ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ మాథ్యూ

**ప్రజాపక్షం/ముత్తారం :** మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ మాథ్యూ అన్నారు.శుక్రవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మంథని పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల,ప్రభుత్వ గురుకుల బాలుర కళాశాల, కృష్ణవేణి హై స్కూల్ లలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు 3,560 మంది అక్రమ రవాణాకు గురవుతున్నారని, పిల్లలు పెద్దలు మహిళలు తేడా లేకుండా మానవ అక్రమ రవాణా అన్ని ప్రాంతాల్లో జరుగుతుందని విద్యార్థి దశ నుండే మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ 100 నెంబర్లను



సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ సుహాసిని, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అమ్మ ఆనంద్ కుమార్, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి జాన్ తిమోతి నాయకర్, గిరిజన గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ జాఫర్, లెక్చరర్లు,బోధన సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని వినతి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కొత్తపల్లి దేవాదాయ శాఖ భూమి విషయంలో ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుపై చర్యలు తీసుకోవాలని కోరితే సమాధానం ఇవ్వకుండా తహసీల్దార్ దురుసుగా మాట్లాడారంటూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ వాపోయింది. ఈమేరకు తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కోర్టు నుంచి స్టే తీసుకువచ్చారని తహసీల్దార్ పేర్కొనగా ఒక కాపీ ఇవ్వమని అడిగినందుకు దురుసుగా మాట్లాడరని పేర్కొన్నారు. తాగి వచ్చారా? అంటూ నిలదీశారని అన్నారు. మెజిస్ట్రేట్ అయి ఉన్న తహసీల్దార్ తాగుడు విషయం మాట్లాడడం సరైన పద్ధతి కాదని, తహసీల్దార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, నాయకులు సత్యనారాయణ చారి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం/కోరుట్ల :** గణేష్ నవరాత్రిఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి డీఎస్పీ రాములు అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశానుసారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయండ జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మెట్‌పల్లి డీఎస్పీ రాములు , సర్కిల్ ఇన్స్‌ఫెక్టార్ సురేష్‌బాబు, ఎస్ఐ చిరంజీవి, ఎంఆర్‌వో కృష్ణమోహన్, కమిషనర్ రవీంధర్‌గౌడ్ విద్యుత్ శాఖ డీఈ మధుసూధన్, ఇరిగేషన్ ఏఈ, అన్ని శాఖల వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసే క్రమంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని, సంబంధిత శాఖలతో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని మండపాల్లో ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని , అన్యమతాలను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం నిషేధమన్నారు. పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, అధికారులు గణేష్ మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తిని సాధించాలి

జిడికె 11వ ఇంక్లైన్‌ను సందర్శించిన డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తిని సాధించి సింగరేణి సంస్థను కాపాడాలని డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రోజున సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు డైరెక్టర్ ఇఅండ్‌ఎంగా ఉన్న సత్యనారాయణ సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన సందర్భంగా ఎఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటీ మెంబర్ సిద్దమ ల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ లు డైరెక్టర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిడికె 11వ ఇంక్లైన్ సింగరేణి లో పెద్ద మిషన్ మైనింగ్ అని ఎక్కువ సంఖ్యలో కార్మికులు క్రమశిక్షణ తో విధులు నిర్వహిస్తున్నారని వారందరికి అభినందనలు తెలుపుతున్నానని, నన్ను సన్మానించిన ఎఐటి



యుసి ఫిట్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు అని, ఈ మైన్ లో ఫిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించానని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కార్మికులందరు కష్టపడి ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ ను పది కాలాల పాటు రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కు సన్మానం చేయడం జరిగిందని ఎఐటియుసి నాయకులు పేర్కొన్నారు. డైరెక్టర్ తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజెందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నట్లు వివరించారు.

### ముస్తాబాద్ లోని కస్తుర్బా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

విద్యాలయాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కిచెన్, స్టోర్ రూమ్ ఇతర గదులు అన్నింటిని తిరిగి వంటకాలను పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న అన్ అకాడెమి ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను పరిశీలించారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సమస్య ఏర్పడిందని ప్రిన్సిపాల్ తెలుపగాపై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకురాలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 8,9,10 విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ పాఠాలను బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలి

క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్తాబాద్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.

### పనుల జాతర 2025 కార్యక్రమం

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పనుల జాతర 2025లో భాగంగా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో నూతన(క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పశువుల పాక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ అలీ బేగం, ముస్తాబాద్ మండల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి, మహిళాసంఘాల సభ్యులు రైతులు ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రామడుగు:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలిచాల, దేశ్‌రాజ్‌పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన నూతనంగా చేపట్టబోయే పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో కలిసి శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీసీఈవో, డీఆర్డీవో పిడి, పంచాయతీ రాజ్ ఈఈ, మండల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, బిసి సెల్ అధ్యక్షుడు పులి అంజనేయులు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్, ఉప్పుల అంజని ప్రసాద్, మాజీ ఎంపిపి వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచులు కోల రమేష్, కాడె శంకర్, అజయ్ రెడ్డి, నర్సయ్య, నాయకులు తడగొండ హనుమంతు, నర్సింగ్‌బాబు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్,డైరెక్టర్లుమాజీప్రతినిధులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఆదర్శలో ప్రెషర్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలలోకి స్వాగతం పలికారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన కల్చరల్ నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూమి, ఉపాధ్యాయులు వెంకటేష్, శ్రీకాంత్, షబ్బీర్, నాగన్న, మధుమోహన్, తిరుపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం సత్యాగ్రహ దీక్ష

### 25న హైదరాబాద్‌లో దీక్షలో ఆర్.కృష్ణయ్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నా రాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, బింగి రాజు, మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పనుగట్ల శేఖర్ గౌడ్, బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్



**ప్రజాపక్షం /గంగాధర:** గంగాధర మండల నూతన తహసీల్దార్‌గా అంబటి రజిత శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. దీంతో ఎమ్మెల్యే సత్యం తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తొందరగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు.

## బిసి రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్‌కు బిసి సంఘాల జెఎసి వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు ప్రభుత్వం చర్యలు తీసకుని బిసిలకు న్యాయం చేయాలని కోరుతూ బిసి సంఘాల జేఏసీ ఆద్వర్యంలో శుక్రవారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. బిసి సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, మియాపూర్ రవీంద్రచారి, మహేష్, రాజులు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషణ్ ఆధారంగా స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం, అందుకనుగుణంగా అసెంబ్లీలో బిల్లు పెట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లును పంపినా ఇంతవరకు స్పందన లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బిసి రిజర్వేషన్లను 42 శాతం సాధించి బిసిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 24, 25న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనా క్షి నటరాజన్ పాల్గొనే పాదయాత్రలో బిసి సంఘాలు, నాయకులు పాల్గొని మద్దతు పలకాలని కోరారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కొత్తపల్లి మండల మాజీ ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్‌లతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పంచాయతీ కార్మికులను సన్మానించారు. వంద రోజుల పనిలో పూర్తిది నాలు పనిచేసిన కార్మికులను గుర్తించి సన్మానించారు. ఈజీఎస్ నిధులతో పశువుల పాకలు నిర్మించుకున్న రైతులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజమ్మ, కొత్తపల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సాబీర్‌పాషా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, , మాజీ ఎంపిటిసి కమల మనోహర్, సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజవకర్గ ఇన్‌చార్జి రాజేందర్‌రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈనెల 24న చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేపట్టనున్న జనహిత పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జనహిత పాదయాత్ర కార్యక్రమానికి తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ కార్పోరేటర్లు, ఇతర నాయకులతో జనహిత పాదయాత్ర విజయవంతంపై రాజేందర్‌రావు సమీక్షించారు. ప్రతి డివిజన్ నుంచి భారీగా కార్యకర్తలను, పార్టీ శ్రేణి తరలించాలని నిర్ణయించారు. కరీంనగర్ రూరల్ మం డలం, కొత్తపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఈ పాదయాత్రను నాయకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతమయ్యేలా కృషి చేయాలని సూచించారు. తాను కరీంనగర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాజేందర్ రావు స్ప ష్టం చేశారు.

**కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించేలా కృషి**

ప్రభుత్వం నుంచి రావాల్సిన మున్సిపల్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజవకర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్‌రావును కలిశారు. ఈ సంధర్భంగా వారి సమస్యలను రాజేందర్‌రావు దృష్టికి తీసుకువచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ హడావిడి

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పనుల జాతర, పల్లెల జాతర అని తెలంగాణ సమాజాన్ని దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ కొత్త నాటకానికి తెరలేపిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాయని, ఎన్నో ఏళ్లుగా పడకేసిన సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయన్నారు. అభివృద్ధి పనుల్లో సర్పంచులు నువ్వా .. నేనా అన్నట్లుగా పోటీపడేవారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలే మారిపోయాయన్నారు. పట్టణాలతో సమానంగా భూములు, ప్లాట్ల ధరలు పెరిగాయని, పల్లె వాసుల అవసరాలు తీరాయని, గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్, రైతు వేదిక, వైకుంఠధామం, సిసి రోడ్లు అందుబాటులోకి రాగా సెంట్రల్ లైటింగ్ సిస్టం, విద్యుద్దీపాల వెలుగుల్లో కాంతులీనుతున్నాయన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం పల్లెల్లో ఎక్కడ వేసిన గొంగడి లాగా అభివృద్ధి పడకేసిందన్నారు. ఎన్ని వేషాలు వేసినా ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్‌లో శుక్రవారం సభ పర్యటనలో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పాఠశాల విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ప్రధానోపాధ్యాయురాలు టి.జానకీదేవిని అభినందించారు. గుణాత్మకమైన విద్యనందించాలని సూచించారు. పాఠశాల మౌలిక వసతులపై అడిగి తెలుసుఉని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్యపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారులు,స్త్రీశిశుసంక్షేమఅధికారులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ కృష్ణ, కాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు(సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించారు. ఈ క్యాంపులో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్, టిబి, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు సందర్శించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విదిగా చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు డాక్టర్ చందన్, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రత్నకుమారి, దేవేందర్‌రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్లు రామకృష్ణ, ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా,పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక మండల బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/జమ్మికుంట:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల, బిజిగిరిషరీఫ్ గ్రామాల పరిధిలోని పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి వెన్నెముకలా మారిందన్నారు. పార్టీలో చేరిన వారిలో తనుగుల పాక్స్ చైర్మన్ పొల్సాని వెంకటేశ్వర్ రావు, బిజిగిరి షరీఫ్ మాజీ సర్పంచ్ యుగంధర్‌రెడ్డి తదితరులున్నారు.

## బోర్‌ను ప్రారంభించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/రామడుగు:**కరీంనగర్ ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో కుమ్మరి సంఘం భవనం వద్ద వేసిన బోరును శుక్రవారం మండల బిజెపి అధ్యక్షుడు మేడి రవీందర్ ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాంపెల్లి చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పూరెళ్ల శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దుర్శేటి రమేష్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షుడు పెంచాల నరేష్, సంఘం ఉపాధ్యక్షుడు నాంపెల్లి శేఖర్ తదితరులున్నారు.

# జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, బెడ్ లేకపోయినా ఏ రోగిని వెనక్కి పంపడం లేదని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.పెద్దపెల్లి జిల్లా లో వైద్యశాఖ అస్తవ్యస్తంగా ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ లేక నవారు మంచాల పై వైద్యం అందిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో, వార్తా పత్రికలలో వ్యతిరేక వార్తలు ప్రచారం అవుతున్నాయని,పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్న కారణంగా మాతా శిశు కేంద్రంలోని అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, స్థల సమస్యల ఉన్న ఆసుపత్రికి వచ్చే రోగులను వెనక్కి పంపకుండా వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలో బెడ్స్ నిండినా కూడా తర్వాత వచ్చే పేషెంట్లను వెనక్కి పంపకుండా నవారు ( ఫోల్డింగ్ కాట్లు)మంచాల పై వైద్య సేవలుఅందిస్తున్నామని ,అవసరం ఉన్న మందులు అన్ని సమకూర్చుకున్నామని అన్ని రక్త పరీక్షలు హాస్పిటల్ లో నే అవుతాయని,100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్థల సమస్య తగ్గుతుందనిమా సామర్థ్యానికి మించి పని చేస్తున్న సిబ్బంది నీ ప్రజలు అర్థం చేసుకోవాలని వారి వంతు సహకారం అందించాలి అన్నారు.

**ల్యాబ్ టెక్నీషియన్‌కు ఘన సన్మానం :** టీవీ యూనిట్లో పెద్దపల్లిలో మెరుగైన సేవలు అందించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా హరిజన పురస్కారం అందుకున్న యాక్టర్ నేషన్ మహమ్మద్ సజావుద్దీన్ ను ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్, ఆర్ యం వో డాక్టర్ విజయకుమార్, మెడికల్ ఫోరం అధ్యక్షులు వి శ్రీనివాస్ గౌడ్, టీవీ యూనిట్ అధికారి దేవ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పురస్కారం జిల్లా కేంద్రానికి రావడం అభినందనీయమని అన్నారు.

## డివైడర్లను తీసివేయాలని కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు గణనీయమైన అసౌకర్యం కలుగుతున్నందున కాలనీ వద్ద నేషనల్ హైవేపై గల డివైడర్లను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశా రు. వారు మాట్లాడుతూ ఈ డివైడర్ల వల్ల ప్రజలు రోడ్డున దాటి వెళ్లడం ప్రమాదకరంగా మారిందని, ఇక వాహనాలు అత్యవసరంగా మలుపు తీయాల్సిన సందర్భాల్లో కూడా సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. డివైడర్లను తీసివేసే అవకాశం గురించి పరిశీలించి, రహదారిపై భద్రతకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు కోనాపూర్ గ్రామంలో శుక్రవారం పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ పనులలో భాగంగా ఇంకుడు గుంతలు, పశువుల షెడ్డు మార్క్అవుట్ ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి అధిక పనులు చేసిన వికలాంగులను ప్లాంటేషన్ లో భాగంగా పని చేసిన కూలీలను గ్రామ పంచాయతీ తరుపున మల్టిపర్పస్ వర్కర్లను సన్మానించడం జరిగిందని ఎంపిడివో చౌడారపు గంగాధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల ఇంచార్జీ ప్లాంటేషన్ మేనేజర్(డిఆర్‌డిఏ) నరేష్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, పిఏసిఎస్ చైర్మన్లు మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, మనోహర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సురేందర్, బొడ్డుపెల్లి రాజన్న, ఉపాధి హామీ ఏపివో శ్రీలత, టెక్నికల్ అసిస్టెంట్ శివ, స్వప్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ముజీబ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ భాగ్యప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని, ఆయన చరిత్రను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లాఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని, తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాంపాలన, రజాకార్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చని అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రబుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు.. షోయబుల్లాఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్, ఫసి, ఫయాజ్ చిస్తి, ఆఫ్నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన




**ప్రజాపక్షం/జమ్మికుంట:** అర్హులైన పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డుకు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డును ఎత్తివేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలతో తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రధర్శన ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 77,78లలో అర్హులైన పేదలను గుర్తించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006లో సుమారు 370 మందికి నివేశన స్థలాలు కేటాయించారని, ఇందిరమ్మ పథకంలో బాగంగా కొంత మంది స్లాబ్‌లెవెల్, లెంటల్ లెవెల్, కొన్ని ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మించుకున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డుకే కేటాయించడం మూలంగా ఇళ్ల మధ్యలో మున్సిపాలిటీ చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీంతో నివాసయోగ్యంగా లేక కనీస వసతులు లేకపోవడం మూలంగా అక్కడ నివాసం ఉండలేకపోతున్నారన్నారు. సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్‌రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర సంతోష్, విజయ, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులున్నారు.

## ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం / చందుర్తి :** మండల ప్రజలు వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమేష్ ఆధ్వర్యం లో శుక్రవారం మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహణ కల్పించారు.గణేష్ మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని , విగ్రహం ఎత్తు , మండపం ఏర్పాటు స్థలం , నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం పోలీస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు.విద్యుత్ శాఖ అనుమతి తో నాణ్యమైన వైర్లు వినియోగించి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు.రెండు కంటె ఎక్కువ స్పీకర్లు పెట్టరాదని , మండలం వద్ద 24 గంటలు వాలంటీర్ తప్పకుండా ఉండాలన్నారు.మండలపాల వద్ద అసాంఘీక కార్యకలాపాలు చేయరాదని, అనుమానస్పద అంశాలపై డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పారమిత ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జిల్లా అథ్లెటిక్స అసోసియేషన్ రాజన్న జిల్లా ఆద్వర్యంలో ఈ నెల 21న నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మొగుళ్ల జయంత్ అండర్ 16 జూనియర్స్ విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో జిల్లాస్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ నెల 30,31 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 జూనియర్స్ విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో జయంత్ పాల్గొననున్నాడు. ఈ పోటీలకు ఎంపికైన జయంత్‌ను పాఠశాల చైర్మన్ ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, టియస్‌వి రమణ, రశ్మిత, వియుయం ప్రసాద్, వినోద్ రావులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు యస్.రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బిపి మిషన్లు అందజేత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. స్థానిక మానసిక వికాలంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్, చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్, కార్తీక్. రౌతు విజయ్, అజయ్,సాయి, శివ,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభి వృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని పలు గ్రామాల్లో అభి వృద్ధి పనులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం ప్రారంభించారు. గొర్రె గొందం లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రాంపూర్ లో పల్లె దావాఖనను,నూక పెల్లి లో అంగన్ వాడి భవనాలను ప్రారంభించారు.అదేవిధంగా ఇటీవల వివిధ కారణాల చేత మరణించిన గొర్రె గుండం గ్రామానికి చెందిన అంజయ్య, ఓబులపూర్ గ్రామానికి చెందిన కుసుమ ఉదయ్ కిరణ్, రాంపూర్ గ్రామానికి చెందిన పారాకొండ రమేష్,జింకరాజం ల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల నగదును ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి,వెలమ లక్ష్మి రెడ్డి, దారం ఆదిరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,నల్ల తిరుపతిరెడ్డి, ఎడ్ల లక్ష్మ ణ్, శేఖర్ గౌడ్, మర్రి లక్ష్మ ణ్, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను ,నేరెళ్ల సతీష్ రెడ్డి ,కంచర్ల లక్ష్మ ణాచారి,మారంపల్లి గంగాధర్,సురేష్ ,కటకం వినయ్,వెంకటేష్,ఎండి ఇమామ్,నరేష్,శరత్, మైపాల్ రావు,హనుమంతు,కంటే అరుణ్, తిరుపతి, స్వామి రెడ్డి, అనిల్, బండి రవి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రూ 55 లక్షలు, రాగినేడులో రూ.70 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ



రమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకార రం సన్న వడ్లకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తామని పేర్కొన్నారు. గజ మాలలు, శా లువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో జి ల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపిడిఓ శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శులు ఝాన్సీ, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని దుర్శేడ్ డివిజన్లో శుక్రవారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస పేరిట డివిజన్లో మహిళలకు డివిజన్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, జె.రఘునందన్‌రావు, గౌతమ్ రావు, వెంకట్ నారాయణ రావు, వార్డు ఆఫీసర్ మణిదీప్, పి.శ్రీహరి రెడ్డి, రవీందర్ రావు, బుర్ర హరీష్ గౌడ్, వైద్య బృందం తదితరులున్నారు.

## బేతిగల్‌లో కొనసాగుతున్న అధికారుల సర్వే



**ప్రజాపక్షం/వీణవంక:**వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో జాండిస్ వ్యాప్తి చెందడంపై శుక్రవారం మిషన్ భగీరథ ఎస్ఈ రాములు గ్రామంలో పరిశీలించారు. వైద్య అధికారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు, వాటర్ ప్లాంటును పరిశీలించి ఏఈ శ్రీనివాస్‌తో మాట్లాడి నీటి నమూనా వివరాలు తెలుసుకున్నారు. ఇన్‌ఫుట్, అవుట్‌పుట్ నుంచి వచ్చే తాగునీటిని పరీక్షించారు. గ్రామంలో వైద్య శిబిరం ఇంకో నాలుగు రోజుల పాటు కొనసాగనుందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఎస్ఈ రాములు వాటర్ ట్యాంకు ఎక్కి పరిశీలించారు. గ్రామ పరిశీలనలో డీఈ ఇంట్రా శ్రీనివాస్, డీఈ గ్రిడ్ టి.బాలరాజు, ఎంపిడివో శ్రీధర్, ఎంపివో సురేందర్ ఉన్నారు.

## ఉరివేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని కాచాపూర్ గ్రామంలో తడిగొప్పుల పోచయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్య సమస్యలు భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన తరిగొప్పుల పోచయ్య ఇటీవల ఆసుపత్రిలో చేరగా లక్ష రూపాయల వరకు వైద్య ఖర్చులు చేసి ఇంటికి తీసుకువచ్చారు. అయితే ఆయన అనారోగ్య సమస్యలతో లక్ష రూపాయలు ఖర్చు చేసినా నయం కాలేదనే మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని కుమారుడు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అరెస్టులకు భయపడేది లేదు.. జీరో వ్యాపారంపై నిరసనలు

### తెలంగాణ ఉద్యమకారుడు సురేందర్ సన్నీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అరెస్టులకు భయపడేది లేదని, జీరో వ్యాపారం నిర్వహిస్తున్న గుజరాతి, రాజస్తాన్ మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు బొంకూరి సురేందర్ సన్నీ అన్నారు. శుక్రవారం రోజున ఓయూ జెసి ఇచ్చిన బంధు పిలుపుమేరకు పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వ్యాపారాలు బంద్ నిర్వహించారు. అనంతరం జండా చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వచ్చి తెలంగాణ దళిత సోదరులపైన దాడులు చేస్తూ, తెలంగాణలోని వ్యాపారాలను దెబ్బ తీస్తున్నారని, వారి వల్ల ఇక్కడి వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్లైవుడ్ షాప్స్, ఎలక్ట్రికల్ షాప్స్, సెల్ ఫోన్ షాప్, మార్బుల్ వ



ర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. జీరో వ్యాపారం చేస్తూ ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలను మోసం చేస్తున్న గుజరాత్, రాజస్థాన్ వ్యాపారులను తరిమివేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అరెస్టులకు భయపడేది లేదని, తెలంగాణ ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేంతవరకు మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం ఆగదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వ్యాపారస్తులు, మార్బుల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

### పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** రైతులకు యూరియా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మంథని పట్టణంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథనిలో రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి యూరియా సమస్యలను గురించి చెప్పడం జరిగింది. రైతన్నలు రోజంతా లైన్లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియా కూడా అందించనటువంటి దౌర్భాగ్యకరమైన స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్‌కు తగ్గట్టుగా సప్లై చేస్తే ఉంటే తెలంగాణలో మాత్రం యూరియా అడ్డదారి పడుతుందని చిన్న,సన్నకారు రైతుల పొలాలు ఎండబెడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం తరహాలోనే యూరియా కోసం రైతన్నలు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఈ కాంగ్రెస్ హయాంలో పునారావృతం అవుతున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ, మల్లేష్, బూడిద తిరుపతి, కోరబోయిన మల్లికార్జున్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్,పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, దూడపాక రోజా,మాచిడి శ్రీధర్, పట్టణ కోశాధికారి వోడ్నాల శ్రీనివాస్, నాయకులు వోజ్జల మురళీకృష్ణ,గుడ్ల గురువేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి చెరువు భూములను కాకర్లపల్లి దళితులకు పంచాలి

### సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో పేదల పాదయాత్ర

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామ దళితులు కమాన్ పూర్ గ్రామస్తులు శుక్రవారం మంథని పాత పెట్రోల్ బంక్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబాలకు గత 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వం రెడ్డిచెరువు సీలింగ్ భూములను ఇచ్చి రెవెన్యూ రికార్డులో నమోదు చేసిందని కానీ భూములను చూపించలేదని ఇట్టి భూములను పంచి పట్టాలు చేయాలని దళితులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. భూమి యజమాని సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములు ప్రభుత్వానికి ఇచ్చినప్పటికీ తప్పుడు దాక్యుమెంట్లతో కోర్టులో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ దళితులను కోర్టు కేసుల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. దళితులపై సిపిఎం నాయకుల పైన ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదని ధ్వజమెత్తారు. దళితులకు రెడ్డి చెరువు భూములు దక్కేంతవరకు సిపిఎం కాకర్లపల్లి గ్రామ దళితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తుందని అన్నారు అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ కుంట ఆక్రమణకు గురవుతుందని చెరువు కింద వ్యవసాయం చేసుకుంటున్న రైతాంగానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుంట భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ పట్టాలు చేసుకుంటున్నారని అన్నారు.భావితరాల కోసం పోచమ్మ కుంటను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు రెవెన్యూ అధికారులు స్పందించి పోచమ్మ కుంట ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,డి.కొమురయ్య, సిపిఎం నాయకులు కుమార్,ఆర్ల సందీప్, గోరింకల సురేష్,మంథని లింగయ్య,అరవింద్,నక్క శేఖర్,వివేక్ తో పాటు కాకర్లపల్లి గ్రామ దళితులు,కమాన్ పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత

### తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్ గౌడ్



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** ఉద్యోగుల భద్రత ప్రతి ప్రభుత్వాల బాధ్యత అని, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ తో చేపట్టిన ఉద్యోగుల ఆత్మ గౌరవసభ వాల్ పోస్టర్ ను శుక్రవారం మంథనిలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఆగస్టు 19 నుంచి 31 వరకు చేపట్టిన 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగుల ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథనిలో మన ప్రభుత్వ ఉద్యోగులు కలిసి సభ విజయవంతం గురించి చర్చించారు. జీవితాన్ని ప్రభుత్వ సేవకు అంకితం చేస్తున్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక అనారోగ్య కారణాలతో మానసిక ఆందోళన చెందుతున్నారని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఆర్థిక భద్రత కల్పించి ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగవెళ్ళి ఉపేందర్ మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానం రద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి,మారేపల్లి నాగరాజు, అధ్యక్షులు ప్రకాష్,ప్రధాన కార్యదర్శి, టి.జి. ఆర్..ఎస్.ఏ జిల్లా అధ్యక్షులు రాములు , రాష్ట్ర నాయకులు లింగం శ్రీనివాస్, విజయ్ కుమార్, కిరణ్ కుమార్, కేశవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పనుల జాతర

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభ నిర్వహించి మంజూరు చేసిన పనులకు శుక్రవారం ముగ్గు వేయడం జరిగిందని ఎంపీడీవో సురేష్, ఉపాధి హామీ ఏపిఓ దయామని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా గ్రామాల్లో నూతనంగా చేపడుతున్న పనులకు లబ్ధిదారులతో కలిసి ముగ్గు పోయడం జరిగిందని అన్నారు. .ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులను శాలువాలతో సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీకార్యదర్శులు రాజేందర్, సంధ్య, మల్లేశ్వరి, సతీష్, తోపాటు ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న మద్ది సాయి కిషోర్ గౌడ్

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ జాగృతి విద్యార్థి సమైక్య పెద్దపెల్లి జిల్లా నాయకులు మద్ది సాయి కిషోర్ గౌడ్ కొత్తూరి రాజయ్య ఫిజియోథెరపీ చేపించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో ఇటీవల ఆదర్శ హాస్పిటల్ సహకారంతో తెలంగాణ జాగృతి విద్యార్థి సమైక్య పెద్దపెల్లి జిల్లా నాయకులు మద్ది సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితంగా వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు కొత్తూరి రాజయ్య కు ఫిజియోథెరపీ చేపిస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు మద్ది సాయి కిషోర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన గ్రామపంచాయతీ నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో శుక్రవారం నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం పనులను మండల ప్రత్యేక అధికారి ఛత్రు నాయక్ ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ప్రహరీలు స్కిగ్రేషన్ షెడ్లను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్, ఎంపివో ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు సాగు నీరు అందించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన 3.0 ప్రతిపాదనల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంట పొలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం హర్ కేత్ కో పానీ నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు.గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాదనలు శాఖల వారీగా 3రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏ కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, సిపిఓ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫజలి బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధితోనే దేశ పురోగతి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ పురోగతి చెందుతుందని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం అన్నారు. పనుల జాతర 2025 లో భాగంగా శుక్రవారం కొడిమ్యాల మండలం చెప్యాల, అప్పారావుపేట గ్రామాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో 2, 199 కోట్ల నిధులతో ఇందిరాశక్తి ఉపాధి భరోసా పథకాల క్రింద పశువుల పాకలు, గొర్రెలు షెడ్లు, కాంపోస్టు గుంతలు, కోళ్ల ఫారాలు, పొలం బాటలు నర్సరీల పెంపకం, పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, గోగురి మహిపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్‌రెడ్డి, గుజ్జల సునీల్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మ్యాకల మల్లేశం, కాడారి మల్లేశం, మల్లారెడ్డి, నోముల తిరుపతిరెడ్డి, అయిలయ్య, అజయ్, నర్సయ్య, అంజయ్య, శ్రవణ్, నాగార్జున , ప్రసాద్, రాజమల్లు, సత్యం గోల్కొండ రాజు, నవీన్ తదితరుల పాల్గొన్నారు

## పనుల జాతర కార్యక్రమంలో ఎంపిడిఒ



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన పనుల జాతర కార్యక్రమంలో ఎంపిడివో మహమ్మద్ సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రెండు పశువుల షెడ్లను ఎంపిడివో ప్రారంభించి ఒక షెడ్‌కి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో పనుల జాతరలో చేపట్టాల్సిన పనుల గురించి ఎంపిడివో వివరించారు. అనంతరం 100 రోజుల ఉపాధి హామీ పనులు చేసిన ఉత్తమ కూలీలను ఎంపిడివో సన్మానించి కొత్త ఉపాధి హామీ పనులు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కొమురయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ భాషా, కారోబార్ రతన్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, వివోఏలు, పనుల లబ్ధిదారులు ఉపాధి కూలీలు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** సామ్ (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్) 202526 లో భాగంగా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. ఎస్.ఎస్.టి మహిళా చిన్న సన్నకారు (5 ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50% సబ్సిడీ వుంటుంది. పెద్ద రైతులకు 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. వ్యవసాయం చేస్తు, ఇప్పటి వరకు యాంత్రియాకరణలో లబ్ది పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, బ్యాటరీ /చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రయెర్స్, రోటవేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్ / ఎంబి ప్లగ్/ కేజ్ వీల్స్ ఇతర పరికరాలు, రోటవేటర్స్/ కల్టివేటర్స్/ఎంబి ప్లగ్/ కేజ్ వీల్స్ ఇతర పరికరాలు కావల్సిన రైతులు ట్రాక్టర్ యొక్క ఆర్.సి రైతు పేరున తప్పనిసరిగా ఉండాలి. పరికరాల వాటి వివరాలు : బ్యాటరీ స్ప్రేయర్లు 31, పవర్ స్ప్రేయర్లు 5, ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ 2, బ్రష్ కట్టర్ 1, రోటవేటర్స్ 2, స్ట్రాబేలర్ 1 పై పరికరాలు కావల్సిన వారు సమర్పించిన ధ్రువ పత్రాలు అప్లికేషన్ ఫారం, పట్టదార్ పాస్ పుస్తకం (జిరాక్స్ ), ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సి జిరాక్స్ జత పరచవలెను. పరికరాలు అవసరమైన రైతులు అప్లై చేసుకోగలరని లబ్ది దారుల ఎంపిక తరువాత సంభందిత పరికరం సరఫరా చేసే కంపనీ పేరున డిడి తియ్యాల్సి వుంటుందని జగిత్యాల మండల వ్యవసాయ అధికారి వినీల తెలిపారు.

## పలు నిర్మాణ పనులకు భూమి పూజ

డిఆర్‌డిఒ కార్యాలయ ప్రత్యేక అధికారి వెంకటరమణ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఎంపిడివో ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పనులు ప్రారంభించారు .బిబి రాజు పల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభ ,పనుల జాతరలో డిఆర్డిఓ కార్యాలయ ప్రత్యేక అధికారి వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ,స్వచ్ఛభారత్ మిషన్,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ,గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖ ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగా మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో బర్రెల కొట్టం ,గొర్రెల కొట్టం ,పౌల్ట్రీ షెడ్ ,ఇంకుడు గుంతలు ,చెక్ డ్యామ్,కంపోస్ట్ గుంతలు ఇందులో భాగంగా పనుల నిర్మాణం పూర్తి అయిన వాటిని ప్రారంభించి.కొత్త గా నిర్మాణం చేపట్టే వాటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ ,డి ఆర్.డి.వో జిల్లా కార్యాలయ ప్రత్యేక అధికారి వెంకటరమణ,ఎంపిడివో ఎస్. రాం రెడ్డి , ఎంపీవో పి.సురేష్ రెడ్డి, ఏపీవో యం. వేణు, గోపి, రాజేందర్, గంగాధర్ పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ,గ్రామస్థాయి అధికారులు లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు10 లక్షలతో నిర్మించనున్న వంట గది నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మోడల్ స్కూల్లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మోడల్ స్కూల్లో వసతులు, విద్య బోధన, భోజన వసతి గురించి తెలుసుకొనివిద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అల్పాహారం చేశారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ..తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలల మౌలిక వస్తువులు కల్పనకు నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులకు సైతం వేసవిలో నూతన సాంకేతిక పై కోచింగ్ ఇవ్వడం జరిగింది.నేడు ప్రభుత్వ పాఠశాలలో "ఏవన్ "సాంకేతికత పై విద్య బోధన జరుగుతుంది. జగిత్యాల నియోజకవర్గం 9 సైన్స్ ల్యాబ్ మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎంపీడీవో రమాదేవి, ఎంఈఓ గాయత్రి, ఎం.పి.ఓ రవి బాబు, డీఈ మిలింద్, ఏఈ రాజ మల్లయ్య, మాజీ సర్పంచ్లు రజిత శేఖర్, బొద్దు దామోదర్, ప్రిన్సిపాల్ సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, సెక్రటరీ మహేశ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు

జిల్లా ఎస్‌సి అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** పారిశుద్ధ్య కార్మికుల స్వచ్ఛత కార్యక్రమంతో ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజా ఆరోగ్యం కుంటుపడుతుందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పండుగ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ఉత్తమ కార్మికులను లోకిని శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సదమెల బాలయ్య, ఎల్లా గౌడ్, బండెల పరశురాం, ఏఎంసి డైరెక్టర్ బొప్ప శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయసేవ శక్తి జిల్లా చైర్మన్‌గా లాల్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** సామాజిక న్యాయసేవ శక్తి రాజన్నసిరిసిల్లా జిల్లా చైర్మన్‌గా గొల్లపల్లికి చెందిన లాల్‌మహమ్మద్ ఎన్నికైన రాష్ట్ర సంక్షేమశాఖ ఉత్తర్వులు జారి అయ్యాయని లాల్‌మహమ్మద్ మీడియా ప్రకటన చేశారు.న్యాయవ్యవస్థ సహాయంతో నేరాల నియంత్రణకు సహకరిస్తానని అన్నారు.అవినీతి,నకిలీలపై భరతం పట్టించడానికి కృషి చేస్తానని అన్నారు.ప్రజాపాలన తీరు తెన్నులు, బాలకార్మికులతో పని చేయించడంపై ఖండిస్తానని ఆయన అన్నారు. మానవహక్కులు, పౌర, విద్యా,శిశు,మహిళ,వృద్ధుల హక్కుల కోసం పోరాడతానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రానికి యూరియా అందించడంలో కేంద్రం తీవ్ర జాప్యం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** రాష్ట్రానికి రావాల్సిన యూరియా కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం మాట్లాడుతూ వానాకాలం పంటకు సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రతి ఏటా వానా కాలంలో రాష్ట్రానికి రావాల్సిన కేటాయింపులో సగానికి పైగా కోతలు పెట్టడంతో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని, రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్రానికి లేఖలు రాసినప్పటికి పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరిపెల్లి మల్లయ్య, జాల రెడ్డి, ఆనంద్ గౌడ్, లక్ష్మారెడ్డి, భూమయ్య, మేరాజ్, లక్ష్మణ్, పోశెట్టి తదితరులు ఉన్నారు.



## మార్వాడి గో బ్యాక్ పిలుపు చట్ట విరుద్ధం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** మార్వాడి గోబ్యాక్ పిలుపులో భాగంగా తెలంగాణ బంద్ చట్టవిరుద్ధమని బిజెపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎవరైనా, ఎక్కడైనా నిర్భయంగా న్యాయపరమైన వ్యాపారాలు చేసుకోవచ్చని చెప్పారు. బంద్‌కు పిలుపునిచ్చిన వారిని కాకుండా బిజెపి శ్రేణులను అరెస్టు చేయడానికి ఖండిస్తున్నామన్నారు. ఈ అరెస్టులతో హిందువల ఐక్యతను విడదీయలేరని అన్నారు. నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్, ప్రధాన కార్యదర్శిలు పొన్నవేని సదయ్య, బద్రి శ్రీకాంత్, కట్కూరి తిరుపతి, మద్ది సుమన్, చల్లవిక్రమ్, రాజేందర్, కిరణ్, సాత్విక్, నితిన్‌లు అరెస్టు అయ్యారు.



## ఓపెన్ యూనివర్సిటీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ కటుకం మధుకర్, స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూడురు దత్తాత్రేయ, కాలేజ్ కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్, టీచింగ్, నాట్ టీచింగ్ సిబ్బంది సత్యనారాయణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ కాసిపేట :** మండలంలోని కోండాపూర్ సబ్ స్టేషన్ 33/11 కేవి ట్రాన్స్‌ఫార్మర్ పెరిడికల్ మైంటెనెన్సు పనులు ఉన్నందున కాసిపేట మండలంలో శనివారం ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నందిపేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామాల్లో పనుల జాతర పనుల ప్రారంభోత్సవం, కొత్తగా చేపట్టిన పనుల భూమిపూజ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఆర్మూర్‌అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారధి పొద్దుటూరి వినయ్ ఆదేశాల మేరకు శుక్రవారం నందిపేట్ మండలంలోని జోర్పూర్, మల్లారం గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ భూమిపూజ చేశారు. గ్రామాల్లో నూతన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని పనులు ప్రారంభించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో పనుల జాతర నిర్వహించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లారం గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నర్సింహా, శ్రీను, లక్కంపల్లి ముత్యం, పురుషోత్తం, గుండ్ల సాగర్, ఎస్‌కె రఫీక్, కార్తీక్ పాల్గొన్నారు.

# నేడు పొలాల అమావాస్య

### ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** గ్రామీణ రైతుల పండుగ, పాడి పశువులను పూజించే పండుగ, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు అందరూ చల్లంగా ఉండాలని పల్లె ప్రజానీకం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే పండుగ పొలాల అమావాస్య. శ్రావణ బహుళ అమావాస్యను పొలాల అమావాస్య అంటారు. స్త్రీలు తమ సౌభాగ్యం కోసం, తమ పిల్లల యోగక్షేమాల కోసం, తమ కుటుంబం కోసం వ్రతాలు ఆచరించడం ఆనాదిగా వస్తున్న ఆచారం. ఈ పొలాల అమావాస్య వ్రత్తం ప్రత్యేకంగా సంతాన రక్షణ కోసం నిర్దేశించబడినది. రైతులు తమ వ్యవసాయం తమతో పాటు శ్రమించిన ఎడ్లనుపూజిస్తారు. ఎడ్లు లేని రైతులు మట్టితో ఎడ్ల ప్రతిమలు చేసి పూజిస్తారు. శ్రావణ మాసంలో మద్యం, మాంసాలకు దురంగా ఉండి, దైవ చింతనతో ఉండే పల్లె ప్రజానీకం శ్రావణ మాసం ముగింపు సందర్భంగా పొలాల అమావాస్య పండుగ జరుపుకుంటారు. కాగజ్‌నగర్ మండలంలోని గ్రామాలలో రైతులు ఎడ్ల పోలాల అమావాస్య పండుగను శనివారం నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పండుగలో రైతులు ఎడ్లకు స్నానం చేయించి వివిధ రంగులతో అలంకరణ చేసి ప్రత్యేకంగా తయారు చేసిన జూలు వస్త్రం ధరింపజేసి ముస్తాబు చేస్తారు. సాయంకాలం కాడెడ్లకు భాషికాలు ధరింపచేసి గ్రామపెద్దలు, మహిళలు, పిల్లలు ఆలయం వద్దకు చేరుకుని గ్రామంలోని హనుమాన్ దేవాలయం చుట్టు ప్రదిక్షణలు కాడెద్దులకు చేయిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పిండి వంటకాలు చేసి కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకుంటారు.

# పలు సమస్యలపై కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణంలోని పలు సమస్యలపై బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. బోధన్ పట్టణంలో వినాయక మండపాల వద్ద సుచి శుభ్రత, నాలాల శుభ్రత ఉండేటట్లు చూడాలన్నారు. ఎలక్రిసిటి సరాఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని, అన్నదానాల జరిగే మండపాల వద్ద మంచినీటి, నీటి సమస్య రాకుండా, రోడ్లపై ఉన్న గణేష్ మండపాల వద్ద ఉన్న గుంతలను పూడ్చి వేసి మొరం వేయించాలని, తదితర సమస్యలపై వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతమ్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దేవకట్టే శివరాజ్, బిజెపి సినియర్ నాయకులు గొడుగు ధర్మపురి ఏశాల సురేంధర్, పెరిక వెంకటేష్, గుంత గంగాధర్, అడ్లూరి ఫణి, కలికోట కృష్ణ, నిమ్మ శ్రీనివాస్, లోసురే అనిల్, బిల్లా విజయ్ ఏనుగంటి గంగా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంపై అవగాహన



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ లో విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యుత్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వినియోగంపై సమాచారం, భద్రతా నియమాలు, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడానికి నిర్వహించారు. విద్యుత్ ఉపకరణాలు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ఎలక్ట్రికల్ సాకెట్లలో చేతులు పెట్టడం, తడి చేతులతో స్విచ్‌లు ముట్టడం వంటివి ప్రమాదకరమని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కరెంట్ బిల్లులను ఎలా ఆదా చేసుకోవాలో వివరించారు. ఎల్ఈడి బల్బులు వాడకం, గృహోపకరణాలను సరిగ్గా ఉపయోగించడం వంటివి చెప్పారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల వల్ల వచ్చే ప్రమాదాలు, వాటిని నివారించే పద్ధతులను అధికారులు విద్యార్థులకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు విద్యుత్ శక్తి ప్రాముఖ్యత, దానిని సురక్షితంగా ఎలా వాడాలనే దానిపై మంచి అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయని అధికారులు తెలిపారు. విద్యుత్ సిబ్బంది కిషోర్, శంకర్, సత్యనారాయణ, పవన్ కుమార్, సాయిబాబా పాల్గొన్నారు.

# చేపూర్ పల్లె గ్రామాలలో పనుల జాతర



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని చేపూర్ గ్రామంలో పశువుల షెడ్డుకు రూ. 90 వేలు వ్యయంతో పల్లె గ్రామంలో గొర్ల షెడ్డుకు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించుకోవాలని ప్రభుత్వం మంజూరు చేసింది. వంద శాతం సబ్సిడితో రాష్ట్ర ప్రభుత్వం మంజూరయ్యాయి. ఈ పనులను ఏపివోసురేష్ బాబు, మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. దీంతో లబ్దిదారులుపంచాయతీ రాజ్ శాఖ మంత్రిసీతక్క, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిలకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, పంచాయతీ సెక్రెటరీ లోక హరీష్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ భరత్, పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్‌సన్, ఐకెపి వివోలు సర్దా సంతోష, సింధుకర్ అమల, సారంగి శాంతి కుమార్, పీల్డ్ అసిస్టెంట్ రజిత, కొంపెల్లి సుధాకర్, తోటపల్లి దేవరాజ్, సర్దా గంగాధర్, సింధుకర్ చరణ్, జోరిగె ధర్మయ్య, లింబాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు డి20లో అవకాశం



**ప్రజాపక్షం/జన్నారం :** ఈ టీవిలో ప్రసారమయ్యే అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్యాన్స్ రియాలిటీ షో డి 20లో జన్నారం నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు సత్తాచాటారు. ఈ కార్యక్రమం కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఎంపికల్లో జన్నారంకు చెందిన ముగ్గురు విద్యార్థులు తుది జాబితాలో స్థానం సంపాదించారు. ఈ విషయాన్ని నటరాజ కళాక్షేత్రం మాస్టర్ నర్మదగౌడ్ వెల్లడించారు. నటరాజ కళాక్షేత్రంలో శిక్షణ పొందుతున్న సహస్ర గౌడ్, యశోద వర్షిని, యశోద మోక్షితలు డాన్స్ మాస్టర్ శశి బృందానికి చెందిన రాజనందిని టీంలో ఎంపికయ్యారు. నిష్టాతులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో జరిగిన కఠిమైన పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి వీరు ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు లభించిన ఈ అవకాశం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## పెంచికల్‌పేట్‌లో పనుల జాతర

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండలంలో పనుల జాతర పనులలో భాగంగా అన్ని మండలంలోని చేడువాయి ఎలకపల్లి, బొంబాయి గూడ గ్రామాల్లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి ఈఈ ప్రభాకర్, ఎంపిడిఒ ఆల్బర్ట్, ఇరిగేషన్ శాఖ డీఈ భద్రయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు, వ్యక్తిగత ఆస్తుల కల్పనలో భాగంగా పశువల కొట్టాలు, నాడెపు కాంపోస్టులు, అజోళ్ల, మేకల కొట్టాలు, కోళ్ల షెడ్లు ఈ యొక్క పనులపై భూమిపూజ, పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఈఈ బి ప్రభాకర్, కస్తూర్బా పాఠశాల, ఎలకపల్లి పాఠశాలను సందర్శించి భోజన వసతి మరియు విద్యార్థుల యొక్క సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన మోటాడి రెడ్డి సంఘం నాయకులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మోటాడిరెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సంఘాన్ని మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ మొట్టడిరెడ్డి సంఘం అధ్యక్షులు గాదరి సంజీవ్‌రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మోతె నవీన్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్‌రెడ్డి, మురళిరెడ్డి, సభ్యులు వినోద్‌రెడ్డి, జగన్‌రెడ్డి, గంగారెడ్డి, రవీందర్‌రెడ్డి సంఘ సలహాదారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎడపల్లి మండలం పోచారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి రూ. 70వేలతో నిర్మించనున్న గోట్ ఫామ్ షెడ్, రూ.20వేలతో నిర్మించనున్న ఇంకుడు గుంతల పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయన్న, నీరడి రవి కుమార్, విజయ చందర్, సాయిలు, చిట్టిబాబు పాల్గొన్నారు.



## దొన్‌పాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో పశువుల షెడ్లు, మేకల షెడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు హాజరయ్యారు. అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, ఎపిఓ శకుంతల, ఎస్సీ సెల్ మండల డైరెక్టర్ ఆనంద్, డైరెక్టర్ మహిపాల్, మాజీ సర్పంచ్ దేవన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి దుర్గ, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతుగల్‌లో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ గేమ్స్ బాలురుకు నిర్వహించారు. మొదటి బహుమతి పోతుగల్ జెడ్‌పిహెచ్‌సి విద్యార్థులు గెలుపొందారు. రెండో బహుమతి నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్జీఎఫ్ గేమ్స్ మండల అధ్యక్షులు నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గేమ్స్‌కు బహుమతులు అందించిన బహుమతుల దాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో చదువుల్లోనూ మంచిగా రాణించాలని తెలిపారు. కనమేని చక్రధర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ఈ కార్యక్రమానికి భోజనాలు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్ రావు, ఎస్‌జిఎఫ్ కన్వీనర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత రక్షణ అధికారులుగా విఐపిల భద్రత మన బాధ్యత

### పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** వ్యక్తిగత భద్రత అధికారులుగా అతి ముఖ్యమైన వ్యక్తుల రక్షణ తమ బాధ్యతగా విధులు నిర్వహించాలని అందుకు కావలసిన ఆర్థిక సాంకేతిక పరిస్థితులను అవగాహన పరుచుకోవాల్సిన విధి ఉందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పిఎస్‌వో (పర్సనల్ సెక్యూరిటి ఆఫీసర్ల) రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని పోలీసు కమాండ్ కంట్రోల్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోలీసు కమిషనర్ పాల్గొని మాట్లాడారు. విఐపిల భద్రత నేపథ్యంలో సేవలు అందించే పిఎస్‌వోల పాత్ర అత్యంత ముఖ్యమైనదని, నైపుణ్యాలను మెరుగుపరచడానికి, అత్యాధునిక విదానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర పరిస్తితుల్లో పిఎస్‌వోలు తీసుకోవలసిన చర్యలపై స్పష్టత ఉండటానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణలో పొందే జ్ఞానం, అనుభవం పిఎస్‌వోల బాధ్యతల్ని మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు దోహదపడుతుందని, ప్రతి పిఎస్‌వో అధిక నైపుణ్యంతో, పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు వెళ్లడానికి ఉపయోగపడుతుందని, అన్నారు. మీ భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో అదనపు డిసిపి ఏఆర్ ఏ. రాంచంద్రరావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి, సతీష్, శేఖర్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాంచ్ మేనేజర్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** డిచ్‌పల్లి మండలంలో పొదుపు సంఘాల మహిళలు, డ్వాక్రా సంఘాలకు మంజూరైన రుణాలు గత రెండు నెలలుగా నిబంధనల పేరుతో ఇవ్వకుండా ఎన్‌డీసీసీబీ డిచ్‌పల్లి మేనేజర్ బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని మండల మహిళా సమాఖ్య సభ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. బ్యాంకుకు వెళ్లిన మహిళలతో అసభ్యకరంగా దురుసుగా ప్రవరిస్తారని ఒక మహిళ అయి ఉండి సాటి మహిళలతో అమర్యాదగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఏదైనా సంఘం రుణం కట్టనిచో వీఓఎల వ్యక్తిగత ఖాతా నుంచి బెదిరించి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తారని తెలిపారు. నాబార్డు నిబంధనలు ఎన్‌డీసీసీబీ అన్ని బ్రాంచ్‌లలో వర్తిస్తవి కానీ వేరే ఏ బ్రాంచ్‌లో కూడా లేని నిబంధనలు పెడుతూ ఖాతాదారులను మహిళా సంఘాలను ఉద్దేశ్యపూర్వకంగా కక్ష్యపూరితంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మేము గతంలో ఎన్‌డీసీసీబీ హెడ్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేయగా నాపైనే హెడ్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేస్తారా నన్ను ఎవరు ఏమి చేయలేరు. మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మీ దిక్కున్న చోట చెప్పుకోండని మాపై దురుసుగా మాట్లాడుతున్నారని స్పందించిన ఎమ్మెల్యే బ్యాంకు చైర్మన్ రమేష్‌రెడ్డికి చరవాణిలో మాట్లాడుతూ అట్టి మేనేజర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళాసంఘాలకు రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# గణేష్ మంటపం నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** గణేష్ మంటపం నిర్వాహకులు నిబంధనలుల పాటించాలని మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మంటపం నిర్వాహకులతో స్థానిక ఎస్సై అనిల్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డిఎస్పీ రాములు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్ మండప నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతోప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. గణేష్ మంటప నిర్వాహకులు పోలీసు, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని అన్నారు. రాత్రి సమయంలో మంటపం వద్ద పడుకోవాలని, మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాత్రి 10గంటల లోపు స్పీకర్లు ఆఫ్ చేయాలని, అదే విధంగా మండపాల వద్ద డిజెలకు పర్మిషన్ లేదని, ఎవరైనా పోలీసు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్, ఎంపిడివో మహమ్మద్ సలీం, ఇబ్రహీంపట్నం, బొమ్మల మేడిపల్లి విద్యుత్ ఏఈలు సతీష్ ప్రసాద్, మండప నిర్వాకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముస్కు నిశాంత్ రెడ్డి శంకుస్థాపన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశానుసారం,శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని బొంకూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు,మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేసి నూతన గృహ నిర్మాణానికి ముగ్గు పోసి,ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందని అన్నారు .రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరు సొంతింటిని కలిగి ఉండాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు తమకి రావడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ , మాజీ సర్పంచులు రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ , గ్రామ మాజీ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్, నాయకులు ములకాల శ్రీనివాస్,తాడూరు సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాస సాగర్,గ్రామ కార్యదర్శి కనక లక్ష్మి ,హౌసింగ్ ఏఈ శ్రీకాంత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని వీడిసిలదే ఇష్టారాజ్యం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** అసాంఘీక కార్యకలాపాలకు ఆజ్యం పోస్తున్న వీడిసిల ఆగడాలను అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చోద్యం చూస్తూ ఉండడంతో మండలంలోని వీడిసిల ఇష్టారాజ్యాంగ హవా కొనసాగుతుంది. ఇటీవలే మండలంలోని రత్నాపూర్ గ్రామంలో వీడిసి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించగా అక్రమ బెల్ట్ షాపుకు రెండు లక్షల 63000, చికెన్ షాప్ 45వేలు, కూల్ డ్రింక్స్ షాప్‌ల నిర్వహణకు 76000రూ.లకు బహిరంగ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన వ్యక్తులు వేలం పాటలో పాల్గొని స్వాధీనం చేసుకున్నారు. ఇలా అక్రమ వ్యాపారాల ద్వారా టెండర్లు దక్కించుకున్న నిర్వాహకులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం ఎన్నో అనుమానాలు తావిస్తుంది. వీడిసిల ఆగడాలను కట్టడి చేయాల్సిన అధికారులు గమ్మున ఉండడంతో వీరి ఆధిపత్యం రోజు రోజుకు పెరిగిపోతుంది. గత నెల రోజుల్లోనే మండల వ్యాప్తంగా ఐదు నుండి ఆరు గ్రామాల్లో అక్రమ వేలం పాటలు నిర్వహించగా గ్రామ అభివృద్ధి కమిటీలకు లక్షల ఆదాయం సమకూరింది. అక్రమ వేలం పాటలు నిర్వహించే వీడిసిలను పట్టుకుని శిక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం, లక్షల్లో చేతులు మారుతున్నాయని అనుమానాలు స్థానికులు వ్యక్తం అవుతున్నాయి. ఏదైనా అధికారులకు చేతులు తడిపితే అక్రమ వ్యాపారాలు కూడా సక్రమమే అనే విధంగా అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు.

## యూరియా సరఫరాలో కేంద్ర మంత్రులు, బిజెపి ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/వీణవంక :** తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని ఇద్దరు కేంద్రమంత్రులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్ ఆరోపించారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడారు. బిజెపి మంత్రుల నిర్లక్ష్యం కారణంగా రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలలో రైతులు లైన్లు కడుతూ వేసుకున్న పంట ఎక్క పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ నుంచి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్‌కు తెలంగాణలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా? అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన కోటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని, దాన్ని అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లనే రైతాంగం ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలోనూ రైతన్న నడ్డి విరిచే నల్ల చట్టాలు తీసుకొచ్చారని, దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపడం తగదన్నారు. సరిపడా యూరియా సరఫరా చేయాలని, లేని పక్షంలో రైతులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, మంత్రి రవి, కీర్తి శివ, రమేష్, నాగరాజు, కొమురయ్య, రాజు, రాజేష్, ఓదెలు తదితరులున్నారు.

## మార్వాడీలు గోబ్యాక్... తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మార్వాడిల అరాచాలకు హైదరాబాద్‌లో దళితవ్యక్తిపై చేయి చేసుకోవడంపై రాచర్ల గొల్లపల్లిలో మార్వాడిల గోబ్యాక్ అంటూ గ్రామస్థులు కొంతమంది వ్యాపారదుకాణాలు బంద్ చేసి నిరసన తెలిపారు.శుక్రవారం తహసీల్దార్ సుజాతకు వినతి పత్రాన్ని అందించారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చి మాపై జులుం చేయడమే కాకుండా నాసిరకం వస్తువులు తీసుకువచ్చి మావ్యాపారాలను దెబ్బతీసే ప్రయత్నంలో ఉన్నారని రాచర్ల గొల్లపల్లి వ్యాపారస్థులు ఆరోపించారు.చేతివృత్తులను మార్వాడిలు దెబ్బతీస్తున్నారని మీడియాతో మాట్లాడారు.మార్వాడిలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు.ఉస్మానియా జేఏసీ పిలుపు మేరకు వాణిజ్యకార్యకలాపాలను విడిచి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ నిరసనను తెలిపి మార్వాడిలపై తగుచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నకిలీ వస్తువులను తీసుకువచ్చి ప్రజలను ఏమార్చుతున్నారని చెప్పారు.అందరి సమిష్టికృషితో మార్వాడిలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఆనాడు ఆంధ్రా గోబ్యాక్ చేసి తెలంగాణ సాధించుకున్నామని ఇప్పుడు మార్వాడిలకు రాజకీయ సహకారం ఇవ్వవద్దని కోరారు.కార్యక్రమంలో వివిధ కుల సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చి తహసీల్దార్‌కు తమ గోడును వెల్లగక్కారు.